



GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

మంగళవారం 21.11.2023 పేజీలు 3





## నేడు కేసీఆర్ ప్రజా ఆశ్వీరాద సభ

మిగతా 3లో

# ప్రజా ఆశీర్వాద సభకు కదలాలి

**-సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ నామ**

**టి మీడియా, నవంబర్ 20,**

**వైరా** లో మంగళవారం జరిగే సీఎం ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయా లని బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు , నియోజకవర్గ ఇంచార్జి నామ నాగేశ్వరరావు ప్రజలకు ,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు . ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం స్థానిక ఎమ్మెల్యే రాములు నాయక్,పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ , స్థానిక నాయ కులతో కలిసి సీఎం కేసీఆర్ సభా ఏర్పాట్లును పరిశీ లించారు . ఈ సందర్భంగా స్థానిక నేతలకు, సభ నిర్వాహకులకు నామ పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా నామ

మిగతా 3లో









# డబ్బు, మద్యం నియంత్రణ కు చర్యలు

## -కలక్టర్, సీపీ

**టి మీడియా, నవంబర్ 20,ఖమ్మం:**
అధికారులు సమన్వయంతో ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్, బ్యాంకర్లు, ఇన్ కం ట్యాక్స్ అధికారులతో ఎన్నికల్లో డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాల నియంత్రణకై చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంతర్రాష్ట్ర, అంతరజిల్లా చెక్ పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి గోడౌన్లు, ఫంక్షన్ హాళ్లు, వేర్ హౌజుల్లో నిల్వలను ఉంచే అవకాశం ఉన్నందున తనిఖీలు చేపట్టాలన్నారు. సరిహద్దుల్లోని ఇతర రాష్ట్ర ప్రాంతాల్లో డబ్బు, ఇతరత్రా నిల్వలు చేసి, తరలించే ప్రయత్నం చేస్తారని, అప్రమత్తంగా ఉండి, ఇట్టివి జరగకుండా చూడాలని అన్నారు. బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీల నివేదిక సమర్పించాలని, అట్టి నివేదికలో పెద్ద మొత్తంలో ఉన్న వాటిని పరిశీలించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి టీములు సీజింగ్ లో ప్రోటోకాల్ పాటించాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాద రావు, డిసిఓ విజయకుమారి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, ఏసిపిలు, బ్యాంకర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నిరంతర అప్రమత్తత అవసరం

## -ఎన్నికల అబ్జర్వర్ తుషార్ కాంత

**టి మీడియా, నవంబర్ 20,ఖమ్మం:**
భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల ఎన్నికల సాధారణ అబ్జర్వర్ తుషార్ కాంత మహంతి అన్నారు. ఆదివారం ఎన్నికల అబ్జర్వర?మ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన పాలేరు నియోజకవర్గ ఇవిఎం స్ట్రాంగ్ రూమ్, ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్ర ఏర్పాట్లను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సిసి టివిలను పరిశీలించారు. భద్రతా సిబ్బందిని స్ట్రాంగ్ రూమ్ చుట్టూ నిఘా పెట్టాలని అన్నారు. లెక్కింపు కేంద్ర ఏర్పాటు పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. టేబుళ్ల ఏర్పాటు, ఏజెంట్ల సీటింగ్, ఇవిఎం ల కదలికలు, అధికారులు, లెక్కింపు విధుల సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్ల ప్రవేశం, నిష్క్రమణ గురించి అడిగి తెలుసుకుని, సూచనలు చేశారు. ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అబ్జర్వర్ అన్నారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామకృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

**- ఎంపీ నామ, లింగాల కమల్ రాజ్, కొండ బాల కోటేశ్వరరావు**

**టీ మీడియా, నవంబర్ 20, మధిర :**
బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..మంగళవారం మధిర నియోజకవర్గ కేంద్రం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బహిరంగసభను నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఆత్కూరు గ్రామ సమీపంలో ఏర్పాటు చేస్తున్న సభ వేదికను హెలిపాడ్ ప్రాంతాన్ని మధిర బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజ్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, తదితరులు పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ బంగారు తెలంగాణ నిర్మాణంలో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను మరోసారి సీఎం గా చూడాలన్న తపన ప్రజల్లో మెండుగా ఉన్నది అన్నారు. ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ అభ్యర్థుల గెలుపు కోసం సీఎం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఆశీర్వాద సభలకు హాజరవుతున్నారని విక్రమంలో రేపు అనగా మంగళవారం మధిరలో నిర్వహించనున్న సభకు ఆయన హాజరుకానున్నారని తెలిపారు. మధుర నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేందుకు ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కొత్తగా ప్రకటించిన విధంగా ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకు మధిర ప్రాంతంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజుని గెలిపించుకోవలసిన ఆవశ్యకత బాధ్యత ప్రజలందరిపై ఉన్నదని అన్నారు. ఇప్పటికే ప్రజల్లో సానుకూలమైన మద్దతు



లభిస్తున్నదన్నారు. సీఎం పాల్గొన్న ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో డిసిసిబి వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు చింత నిప్పు కృష్ణ చైతన్య, మాజీ ఎమ్మెల్యే బండారు అంజన్ బాబు, మొండితోక జయాకర్, కరివేద సుధాకర్ రావూరి శ్రీనివాసరావు చిత్తర నాగేశ్వరరావు కనుమూరు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేసిన కేసు లో ముగ్గురికి జైలు శిక్ష

**టి మీడియా, నవంబర్ 20:కొత్తగూడెం లీగల్ :**
కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మోసం చేశారని జైలు శిక్ష జరిమానా విధిస్తూ మొదటి అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎ. సుచరిత సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... 2015 జూన్ 12వ తేదీన కార్ లో ముగ్గురు వ్యక్తులు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోకి ప్రవేశించి, ఇన్వెస్టిగేషన్ బ్యూరో హైదరాబాద్ నుండి వచ్చామని, కార్ లో మరో ఇద్దరున్నారని, రికార్డు చెకింగ్ కి వచ్చామని అకౌంట్స్ చూపించమని ఆడిట్ చేద్దాం అని,రికార్డులు చూసి రికార్డులను అన్ని తప్పులు ఉన్నాయని,తనను బయటకు పిలిచి రిపోర్ట్ పెడితే నీ ఉద్యోగం పోతుందని బెదిరించి భయభ్రాంతులకు గురి చేసి తను ఆలోచించుకునేలోపు వారి కారులో కొత్తగూడెం తీసుకెళ్లి 10000 రూపాయలు ఏటీఎం నుండి డ్రా చేయి%శీ%చి తీసుకున్నారు. ఈ విషయం ఎవరికైనా చెప్పితే ఇబ్బందులకు గురిచేస్తామని బెదిరించి వెళ్లిపోయారు వారిని చుస్తే గుర్తు పట్టగలనని అప్పటి స్పెషల్ ఆఫీసర్ మారేడు పద్మజ జులూరుపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కే నరసింహారావు కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి ఎస్. ఐ. పి.శ్రీనివాసరావు దర్యాప్తు అనంతరం కామేపల్లి మండల గోవింద్రాల గ్రామానికి చెందిన హక్తుర్ సక్రం, గుగ్లోత్ చంద్రు, సుజాతనగర్ మండలం సీతంపేట బంజరకు చెందిన బానోత్ ప్రశాంత్ ల పై కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేసారు. కోర్ట్ లో ఆరుగురు సాక్షులను విచారించారు. పై ముగ్గురి పై నేర%శీ% రుజువు కాగా, రెండు ఇయర్స్ జైలు శిక్ష, ముగ్గురికి చెరి రెండు వేల రూపాయల జరిమానా విదిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపిఓ విశ్వశాంతి నిర్వహించారు. లైజాన్ %శ్రీ%ఆఫీసర్ ఎమ్. హరిగోపాల్ కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ( పిసి) ఉపేందర్ రావు లు సహకరించారు.

# గ్రేయిన్ మార్కెట్ నీ తరలించాలని కుట్రలు చేశారు

**- అడ్డుకొని పోరాడిన సీపీఎంకి ఓటేయండి**

**-అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ చారం**

**టి మీడియా, నవంబర్ 20,ఖమ్మం :**
గ్రేయిన్ మార్కెట్ నీ తరలించాలని కుట్రలు చేసిన చరిత్ర బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్థులది అన్ని,మార్కెట్ తరలింపును అడ్డుకొని పోరాడిన సీపీఎంకి నాకు ఓటేయండనీ సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ తెలిపారు.

సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ గారి విజయనీ కాంక్షిస్తూ స్థానిక ఖమ్మం త్రి టౌన్ లో సీపీఎం త్రి టౌన్ కమిటీ అధ్వర్యంలో గాంధీ చౌక్ లో వ్యాపార,కార్మికులలో షాప్ టూ షాప్ తిరుగుతూ యర్రా.శ్రీకాంత్ గారు ఓటుని అభ్యర్థిస్తు విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా గాంధీ చౌక్ సెంటర్ లో సీపీఎం త్రి టౌన్ కార్యదర్శి భూక్యా.శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని,వారు ఎప్పుడైన కార్మికుల,ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల, ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఎం పార్టీకి నాకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.నేను గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య



వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని,అనేక నిర్బంధాలు,కేసులను సైతం ఎదుర్కొని పనిచేస్తున్నానని ఆయన తెలిపారు.ఖమ్మం గ్రేయిన్ మార్కెట్ నీ తరలించాలని కుట్రలు చేసిన చరిత్ర బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్థులది అన్ని,మార్కెట్ తరలింపును అడ్డుకొని పోరాడిన సీపీఎంకి నాకు ఓటేయండనీ,అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని,నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా కార్మికుల,ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని,కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, సీపీఎం జిల్లా నాయకులు యర్రా.శ్రీనివాసరావు,బండారు.రమేష్,తుడుం.ప్రవీణ్,త్రి టౌన్ నాయకులు వాజినేపల్లి.శ్రీనివాసరావు,బండారు.యాకయ్య, 35 వా డివిజన్ కార్పొరేటర్ వేల్లంపల్లి.వెంకట్రావు,బండారు. వీరబాబు, పత్తిపాక.నాగ సులోచన,మహమ్మద్.ఖాసిం, శీలం.వీరబాబు, షేక్.మస్తాన్,బి.చౌదరి, అలివేలం, బ౹ా క్య. న ం బ౹ ద్ర ,రంగు.హనుమంత చారి,సోమవమ్రా సుధీర్,సారంగి.పాపారావు, చీకటిమల.శ్రీను ,గబ్బెటి.పుల్లయ్య , ని నరసింహారావు,హెచ్.పీరయ్య,మేకల.మల్లికార్జున్,పాశం.సైదమ్మ,షేక్.అమీనా,బండారు.సునీత,నల్లమాస.వీరస్వామి,అక్కెనపల్లి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ కావ్యాచంద్ యాలముడికు పురస్కారం

**- సత్కరించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్..లి.**

**- నెల నెల వెన్నెల లో ప్రశంసల వెలువ**

**టి మీడియా, నవంబర్ 20, ఖమ్మం :**
మధుమేహం, ఎండోక్రైనాలజి, థైరాయిడ్,జనరల్ మెడిసిన్,స్త్రీల సమస్యలు
పలు వైద్య విభాగాలలో విశేషసేవలుఅందిస్తూ..అనేక పురస్కారాలు పొందిన ఏకైక తొలి మహిళా వైద్యురాలిగా రాణిస్తున్న...కావ్య హాస్పిటల్స్ ఖమ్మం సీఈవో డాక్టర్ కావ్యాచంద్ యాలముడికి ప్రశంసలు లివెల్లువ వెల్లువెత్తి%శీ%ది.ఆదివారం రాత్రి ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నెల నెల వెన్నెల సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికిఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. అదే వేదికపై ప్రముఖ వైద్యురాలు,కావ్య హాస్పిటల్స్ ఖమ్మం సీఈవో డాక్టర్ కావ్యా చంద్ యాలముడిని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ శాలువాతో ఆమెను ఘనంగా సత్కరించి ప్రత్యేకంగాఅభినందించారు..ఈకార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు... ఖమ్మంకళాపరిషత్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డాక్టర్ నాగబత్తిని రవి, వేల్పుల విజేత, నెల నెల వెన్నెల కార్యక్రమ నిర్వాహకులు సుబ్రమణ్య కుమార్, జగన్ మోహన్ రావు, కావ్య హాస్పిటల్ చైర్మన్ రవీందర్ యాలముడి, ప్రసూన పారుపల్లి హర్షం వ్యక్తం చేశారు.

## అదనపు బ్యాలెట్ యూనిట్ ల పరిశీలన

**టి మీడియా, నవంబర్ 20, పాల్వంచ :**
అదనపు బ్యాలెట్ యూనిట్ ల మొదటి దశ పరిశీలన పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం రాత్రి కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయంలో ర్యాన్డ మైజేషన్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారిని, సహాయ రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
జిల్లాకు వచ్చిన 160 అదనపు బ్యాలెట్ యూనిట్ ల మొదటి దశ పరిశీలన పూర్తి చేశామని చెప్పారు. జిల్లాలోని ఇల్లందు, పినపాక, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2 బ్యాలెట్ యూనిట్లను వినియోగించడం జరుగుతుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అదనపు బ్యాలెట్ యూనిట్ వినియోగిస్తున్న నేపథ్యంలో జిల్లాకు 160 అదనపు బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని అన్నారు. జిల్లాకు కేటాయించిన అదనపు బ్యాలెట్ యూనిట్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ పరిశీలన పూర్తి చేశామని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్...

**1500 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక**

**-రేగా తోనే మా అడుగులు**

**టి మీడియా, నవంబర్ 20,భద్రాద్రి కొత్తగూడెం:**
జిల్లా మణుగూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %ం% పినపాక శాసనసభ్యులు %ం% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు గారి సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మణుగూరు మండల అధ్యక్షులు గురజాల గోపి, ఇల్లందు కాంగ్రెస్ ఎన్నికల కోఆర్డినేటర్ అశ్వాపురం ఎంపీటీసీ పోరెడ్డి విజయలక్ష్మి, మణుగూరు ఎస్టీ సెల్ అధ్యక్షులు కిషన్ నాయక్, కొండబాబు లక్ష్మయ్య, కొరివి రవి శేఖర్, కృష్ణవంశీతోపాటు సుమారు 1500 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరారు, ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు గారు, గులాబీ కండువా లు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# నేడు కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

**ఏ ర్పాట్లు పరిశీలించిన మంత్రిసత్యవతి రాథోడ్**

**టి మీడియా, నవంబర్ 20,మహబూబాద్** :జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం కేంద్రంలో మంగళవారం జరగనున్న బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ గారి ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణ ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు, మహబూబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు గారు సభస్థలిని ఏర్పాట్లను పరిశీలించి అక్కడ జరుగుతున్న పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గారి ప్రజా ఆశీర్వాద సభకు పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు , అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, మూడోసారి సీఎం కేసీఆర్ గారిని గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఇప్పటి కే అన్నీ సర్వేలు బిఆర్ఎస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయని ప్రజల మనసులో రాబోయే 30 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకే తెలంగాణ



అధికారం కట్టబెడతారని తెలిపారు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అన్ని 12 కు 12 స్థానాలు గెలుస్తామని అన్నారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ గారు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు, ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి సుమారు 1లక్ష మంది ఈ సభకు హాజరుతున్నట్లు తెలిపారు, సభకు ప్రజలను మరింత ఉత్సాహ పరిచేదందుకుగాను గాయకుల బృందం హాజరవుతున్నట్లు తెలిపారు.

# దూషించడం, చెప్పుల కాళ్లు చూపించడం ఆయన నైజం..

**బీఆర్ఎస్ పాలనలోనే ఖమ్మం అభివృద్ధి**

**- మంత్రి పువ్వాడ**

**టీ మీడియా, నవంబర్ 20, ఖమ్మం బ్యూరో :**
బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే ఖమ్మం నియోజకవర్గం సమగ్రాభివృద్ధిని సాధించిందని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఎన్నెన్నో మాటలు చెబుతున్న కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు. అతను ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. అసభ్య పదజాలంతో దూషించడం, అహంకార దర్పాన్ని ప్రదర్శించడం, కాలు మీద కాలు వేసుకొని ప్రజలకు చెప్పులు చూపించడం తప్పా ఆయన మరేమీ చెయ్యలేదని దుయ్యబట్టారు. 2014 వరకు ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్న తుమ్మల.. ఇక్కడి తాగునీటి సమస్యను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. వీటన్నింటి గురించి ప్రజలు ఆలోచించాలని కోరారు. ఖమ్మం నగరంలో సోమవారం పర్యటించిన ఆయన.. 50వ డివిజన్‌లో కార్పొరేటర్ రాపర్తి శరత్ ఆధ్వర్యంలో, 53వ డివిజన్‌లో ముళ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనాల్లో మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గం ఒకప్పుడు ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. తాను ఖమ్మం ఎమ్మెల్యేగా గెలుపొందే నాటికి ఇక్కడి తాగునీటి సమస్య ఎలా ఉందో తనకు ఇంకా గుర్తే ఉందని అన్నారు. అందుకే ఈ సమస్య



శాశ్వత పరిష్కారానికి నడుం బిగించానని గుర్తుచేశారు. తుమ్మల పదవీకాలం పూర్తయ్యే నాటికి ఖమ్మంలో నాలుగే ఓవర్ హెడ్ ట్యాంకులు ఉండేవని, తాను మంత్రిని అయ్యాక వాటి సంఖ్య 24కు పెంచానని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో మిషన్ భగీరథ పథకం ద్వారా రూ.350 కోట్లతో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించానని అన్నారు. వయసును, అనుభవాన్ని మర్చిపోయి తుమ్మల పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ప్రజలు వీటన్నింటినీ గమనించి తనకు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూరాకుల నాగభూషణం, పగడాల శ్రీవిద్య, పగడాల నాగరాజు, అమరగాని వెంకన్న, బత్తుల మురళి, పొన్నం వెంకటేశ్వర్లు, రేణుక, కృష్ణయ్య, ఖాసిం, ఝాన్సీ, రాపర్తి అరవింద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారగారి శిక్ష

**టి మీడియా, నవంబర్ 20:కొత్తగూడెం లీగల్ :**
ఫోక్షో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి (స్పెషల్ జడ్జి పోక్సో )ఎమ్. శ్యామ్ శ్రీ సోమవారం తీర్పు చెప్పారు.పాల్వంచ రూరల్ మండలం నాగారం గ్రామ%శీ%నకు చెందిన ముత్యాల అనిల్ కుమార్ 2019 అక్టోబర్ 20న మైనరు కూతురు తన ఇంటి ప్రక్కన ఖాళీ స్థలంలో ఆడుకుంటుండగా నాగారంకు చెందిన బోర్ల వెంకట్ మైనర్ బాలికకు చాక్లెట్ ఇస్తానని మాయమాటలు చెప్పి, జామాయిల్ తోట లోకి తీసుకొని వెళ్లి అసభ్యంగా ప్రవర్తించుటకు ప్రయత్నం చేస్తుండగా అదే గ్రామానికి చెందిన యువతి చూసి తన భార్యకు చెప్పగా వెంటనే వెళ్లి చూడగా వెంకటి భయంతో పారిపోయినాడని పాల్వంచ రూరల్ పి. ఎస్. లో పిర్యాదు చేయగా అప్పటి ఎ ఎస్ ఐ. కె. శ్యామ్సన్ రావు కేసు నమోదు చేసుకున్నాడు. అప్పటి ఎస్. ఐ. కే. శ్రీధర్ దర్యాప్తు అనంతరం కోర్టు లో చార్జ్ షీట్ దాఖాలు చేశారు. కోర్ట్ లో పన్నెండు మంది సాక్షులను విచారించారు. వెంకటి పై నేర%శీ% రుజువు కాగా, వెంకట్ కి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 5000 రూపాయల జరిమానవీదిస్తూ తీర్పు చెప్పారు ప్రాసిక్యూషన్ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ నిర్వహించారు.కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎమ్. హరిగోపాల్,కోర్టు డ్యూటీ ఆఫీసర్( కోర్టుపిసి) శిగా వెంకటేష్ లు సహకరించారు.

## కేసీఆర్ సభ..

**మొదటిపేజీ తరువాయి**



మాట్లాడుతూ సీఎం సభకు ఊరువాడా తరలివచ్చి బ్రహ్మరథం పట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం సభలకు మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి, జయప్రదం చేస్తున్నారని అన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనని నామ స్పష్టం చేశారు. మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించి, అసెంబ్లీకి పంపించాలని నామ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి మదన్ లాల్, ఎమ్మెల్యే రాములు నాయక్ ,పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు ,దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు బోయినపల్లి కృష్ణ మూర్తి, చిత్తారు సింహాద్రి యాదవ్ ,వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపూడి సీతారాములు, కౌన్సిలర్లు వనమా విశేశ్వ రరావు, కొత్త వెంకటేశ్వరరావు కాపా మురళీకృష్ణతో పాటు మోరంపూడి ప్రసాద్ , తన్నీరు రవి, చల్లగుండ్ల నాగేశ్వరావు పసుపులేటి మోహన్ రావు భూమాత కృష్ణమూర్తి , సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సింగవరపు నరేష్, నామ సేవా సమితి నుంచి చాపలమడుగు సన్నీ, ఈసం మురహరి, తదితరులు పాల్గొన్నారు